


# ధాన్యం కొనుగోలుకు
# కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన
- 2 లక్షల 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 344 కేంద్రాల ఏర్పాటు
- రబీ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 20:** రబీ మార్కెటింగ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి 2024-25 రబీధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం రబీ సీజన్ కు సంబంధించి లక్షా 85 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం, 73 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం, మొత్తం 2 లక్షల 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. గత సీజన్ లో ధాన్యం రవాణా అంశంలో ఎక్కడైనా చిన్న, చిన్న ఇబ్బందులు వస్తే వాటిని పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 344 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఏప్రిల్ రెండవ వారం నుంచి ధాన్యం కోతలు ప్రారంభమవు తాయని, జిల్లాలో వరి పంట కోతల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకుని వచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని, కొనుగోలులో ఎక్కడా ఒత్తిడి లేకుండా క్రమ పద్ధతిలో ధాన్యం తీసుకుని వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధ్రువీకరణ చేసి కొనుగోలు కేంద్రం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి మనకు సన్న రకం వడ్లు రాకుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, మొదలగు వసతులు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు సమయంలో రైతులకు వడదెబ్బ తగిలే అవకాశాలను నివారించాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. వేయింగ్, తేమ యంత్రాల పని తీరును చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని సంచులు, అకాల వర్షాల నుంచి పంట కాపాడేందుకు వీలుగా టార్ఫాలిన కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రతి సెంటర్ వద్ద ఉన్న గన్ని బ్యాగుల వివరాలను నోటీసు బోర్డుపై రాయాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీలు ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా సహకార అధికారి గంగాధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవభూమి
## జిల్లా అనుబంధం
21 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:7
www.epaper.navabhoomi.in


# పునర్జన్మ కేంద్రాలుగా డయాలసిస్ కేంద్రాలు

- విద్య వైద్యంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి
- ఇల్లెందులో డయాలసిస్ యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లెందు మార్చి 20 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు ఏరియా ఆస్పత్రిలో మరో మూడు డయాలసిస్ యూనిట్లను గురువారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. డయాలసిస్ యూనిట్లతో పాటు ఫిజియోథెరపీ సేవలను కూడా ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఇల్లెందు ఏరియా ఆస్పత్రిలో ఐదు డయాలసిస్ యూనిట్లు ఉండగా మరో మూడు యూనిట్లను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లాలో విద్య, వైద్యం విషయంలో



ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలోచనలకు అనుగుణంగా డిసిహెచ్ఎస్ రవిబాబు పేద రోగులకు వైద్య సేవలను అందించడంలో విశేష కృషి చేస్తున్నారు. అవి డయాలసిస్ కేంద్రాలు కావు, మనుషుల పునర్జన్మ కేంద్రాలని పలువురు కొనియాడుతున్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిహెచ్ఎస్ రవిబాబు, సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ ల సమన్వయం మూలంగా ఇల్లెందు ఏరియా ఆస్పత్రిలో ప్రతి రోజూ ఓపీ సంఖ్య వందల్లో ఉండటం విశేషం. ఒకనాడు నేను రాను



బిడ్డో ప్రభుత్వ దవాఖానాకు అనే వారు, నేడు ప్రభుత్వ హాస్పిటల్స్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో క్యూ కట్టడం విశేషం. గురువారం జరిగిన డయాలసిస్ యూనిట్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పాటు డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ రామ్ నివాస్, ఫిజియోథెరపీ డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ శేఖర్, డాక్టర్ బన్సీలాల్, డయాలసిస్ టెక్నీషియన్ వంశీ, అఖిల్, ఫిజియోథెరపీ టెక్నీషియన్, జగదీష్, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొడుకు వేధింపులు భరించలేక
# కొడుక్కి ఉరి వేసి చంపిన తల్లి

**కొత్తగూడెం మార్చి 20 నవభూమి ప్రతినిధి:** కొడుకు మధ్యానికి బానిసై నిత్యం వేదిస్తూ ఉండటంతో తల్లీ, తన కొడుకు కాళ్ళు చేతులు కట్టేసి, ఉరి వేసి చంపేసిన సంఘటన లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డలో చోటు చేసుకుంది. ఎస్సై రమణా రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎదురుగడ్డకు చెందిన రాజకుమార్ (40) మద్యానికి బానిసై నిత్యం భార్య, పిల్లలు, తల్లిని వేదిస్తున్నారు. భర్త వేధింపులు భరించలేక అతని భార్య సుకన్య కూతురికి ఉరి వేసి, తను ఉరి వేసుకుంది. ఇది చూసిన తల్లీ దూడమ్మ కోడలిని కాపాడింది. సుకన్య కూతురు చనిపోయింది. అయిన ఇలా వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. గురువారం కూడా బాగా తాగి ఇంట్లో గొడవ పడి వేదిస్తున్న కొడుకును చంపాలని నిర్ణయించుకుంది. మద్యం మత్తులో నిద్ర పోతున్న



కొడుకు కాళ్ళు చేతులు కట్టేసి ఉరి వేసి చంపింది. ఈ విషయం కోడలు సుకన్యకు చెప్పింది. సుకన్య ఈ విషయాన్ని లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పెనుబల్లి, కల్లూరు మండలంలో
# మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- పొంగులేటికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు
- ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి











**కల్లూరు, నవభూమి, మార్చి 20:** పెనుబల్లి, కల్లూరు మండలాల్లో గురువారం రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పొంగులేటి రాకతో గ్రామాలలో బ్రహ్మరథం పట్టి, మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. మంత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఇందిరమ్మ గృహ నిర్మాణానికి, సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. పెనుబల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుని గృహ నిర్మాణానికి, ఎస్టిపి (ఎస్.డి.ఎఫ్.) నిధులు 87 లక్షలతో చేపట్టిన అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు కూడా చేస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను సరి చేస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 4 లక్షల 50 వేల ఇండ్ల నిర్మాణం చేపట్టి, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్లను కట్టే దిశగా ప్రభుత్వం పని చేస్తున్నదని ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 57 వేల 626 ఉద్యోగాల భర్తీ చేస్తూ నిరుద్యోగులకు నియామక పత్రాలను అందజేశామని అన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల 450 కోట్లు ఖర్చు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా 20 వేల 676 కోట్ల రైతుల రుణాలను మాఫీ చేశామని, సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించామని, పండించే ప్రతి ఎకరానికి 12 వేల రైతు భరోసా క్రింద, మొదటి విడత 6 వేల రూపాయలు నెలాఖరులోగా అందరికి అందజేస్తామని అన్నారు. యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో అద్భుతమైన పథకాన్ని రూపొందించారని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50 వేల నుంచి 4 లక్షల వరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 5 వేల మందికి తగ్గకుండా ఇచ్చేందుకు చర్యలు తీసుకొని, దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. పేదలకు 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు లెవల్ తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. పైలెట్ గ్రామంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులు కూడా పరిశీలించి వారికి కూడా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. స్థానికంగా ఉన్న అటవీ భూముల వివాదాలను రాబోయే 20 రోజుల్లో పరిష్కరించాలని మంత్రి అధికారులకు సూచించారు. సీతారామ ప్రాజెక్టు కాల్వల క్రింద తూము నిర్మించి రామచంద్రాపురం, ఎరుగట్ల గ్రామాల చెరువు నింపేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలతో ప్రత్యేకంగా స్త్రీ టీ క్యాంటీన్ లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో 4 వేల వరకు వివిధ వ్యాపార యూనిట్లను మహిళలచే ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 2 పెట్రోల్ పంప్ లను మహిళా సంఘాలు నిర్వహించేలా ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కొరతను తీరుస్తూ ప్రభుత్వం నూతనంగా ఉపాధ్యాయులను భర్తీ చేయడం జరిగిందని, నాణ్యమైన విద్య పిల్లలకు ఉచితంగా అందేలా పని చేస్తున్నామని, ఏ.ఐ మాధ్యమం, కంప్యూటర్ విద్య, ఆంగ్ల భాష పరిజ్ఞానం విద్యార్థులకు అందిస్తున్నామని అన్నారు. సబ్ సెంటర్ నుంచి జిల్లా ఆసుపత్రి వరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రైవేట్ వైద్యం అవసరం రాకుండా ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక ఎకరం కూడా ఎండిపోకుండా సాగునీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదల అభివృద్ధికి సొంత ఇండ్లు ఉండటం చాలా అవసరమని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసిన తర్వాత ఇందులో నుంచి వచ్చిన అనుభవాలను వినియోగిస్తూ ఇతర ప్రాంతాల్లో కూడా పనులు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం మంత్రి, కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామంలో 95 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, డి.ఎం.ఎఫ్.టి నిధులు 25 లక్షలతో నిర్మించిన లైబ్రరీ, రీడింగ్ హాల్ ను ప్రారంభించారు. కల్లూరు మండలం యర్రబోయినపల్లి గ్రామంలో సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి 77.50 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఎఫ్ఆర్వో పి. స్నేహలత, తహశీల్దార్లు జి. ప్రతాప్, సాంబశివుడు, ఎంపిడివో లు అన్నపూర్ణ, చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: ఎంఈఓ

**జూలురుపాడు, మార్చి 20 (నవభూమి ప్రతినిధి)-** రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి బాణోత్ జూంకిలాల్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఏడు ప్రభుత్వ, రెండు ప్రయివేటు మొత్తం తొమ్మిది పాఠశాలల నుంచి 347 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ ఆంటోనీ ఉన్నత పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 304 మంది ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 43 మంది విద్యార్థులు ఉన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 170 మంది, సెయింట్ ఆంటోనీ పాఠశాలలో 177 మందికి పరీక్ష ఏర్పాట్లు పూర్తి చేశారు. బాలికలు 206, బాలురు 141 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరౌతున్నారు. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు, ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో వెలుతురు కొరకు విద్యుత్, త్రాగు నీటి వసతి కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో వుంటుందన్నారు. ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని అని దూర ప్రాంత విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకావాలని సూచించారు. స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు తప్పెట లక్ష్మి నరసయ్య, సుజాత నగర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దారవత్ నరసింహా రావు, అధికారులు పాల్గొన్నారు.




# కలకోడిమలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు వడ్డే రామారావు



**తల్లాడ, నవభూమి, మార్చి 20:** తల్లాడ మండలం లో కలకొడిమ గ్రామంలో సిసి రోడ్డుకు కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు గురువారం ఈరోజున శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషితో సిసి రోడ్లు మంజూరైనట్లు వెల్లడించారు. ఈజీఎస్ నిధులు 30 లక్షలు మంజూరు కావడంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే రాగమయి, కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆదూరి దాసు రావు, సెక్రెటరీ ప్రశాంత్, గ్రామ ప్రత్యేకా అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మండల లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదిగా దంతాల ఆనంద్



**ఇల్లెందు మార్చి 20 నవభూమి ప్రతినిధి:** మండల లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదిగా స్థానిక సీనియర్ నోటరీ న్యాయవాది దంతాల ఆనంద్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్199 ప్రకారం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇట్టి కమిటీ న్యాయవాదిగా పేద ప్రజలకు సత్వర నాయ సలహాలు సూచనలు అందించడానికి వీలుంటుంది. గ్రామ, గ్రామాన న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించి ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పిస్తుండాలి. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు గ్రామ, గ్రామాన న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించి ప్రజలకు చట్టాల పట్ల, కేసులు రాజీపట్ల అవగాహన పెంపొందించాల్సి ఉంటుంది. ఆనంద్ పదవి కాలం రెండు సంవత్సరాలు పాటు కొనసాగుతుంది. సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తున్న న్యాయవాది ఆనంద్ తన వృత్తిని కొనసాగిస్తూ మండల లీగల్ సర్వీసెస్ సభ్యునిగా ప్రజలకు సత్వర నాయం అందేలా ముందుకు వచ్చినందుకు పలువురు పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా ఆనంద్ తండ్రిగారైన దంతాల బిక్షపతి సింగరేణి సంస్థ నందు కాంట్రాక్టర్ గా పట్టణంలో పేరు ఉన్న వ్యక్తి. అంతేకాకుండా స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ గా కూడా అనేకమంది పేద ప్రజలకు సహాయ, సహకారాలు అందించి సింగరేణి సంస్థ నందు సుమారు 95 మందికి ఉద్యోగ అవకాశాలు ఇప్పించారు

# రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలి

**గార్ల, నవభూమి, మార్చి 20:** ఏజెన్సీ ప్రాంతమైన గార్ల మండలానికి రెగ్యులర్ తహసీల్దార్ ను నియమించాలని న్యూ డెమోక్రసి మండల కార్యదర్శి జి. సక్రు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం జిల్లా కలెక్టర్ కు అందించిన వినతి పత్రం ప్రతులను స్థానిక విలేఖరులకు అందించారు. ఇన్చార్జి తహసీల్దార్ వల్ల తహసీల్దార్ కార్యాలయం లో పనులు జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇన్చార్జి తహసీల్దార్ ఎప్పుడూ వస్తారో ఎప్పుడూ పోతారో తెలియని స్థితి నెలకొందన్నారు. రెగ్యులర్ తహసీల్దార్ నియమించాలని ఆయన కోరారు.

# విద్యార్థులు ఒత్తిడి లేకుండా 10 పరీక్షలు రాయాలి

**ఎర్రుపాలెం, నవభూమి,మార్చి 20–** విద్యార్థులు నేటి నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా లక్ష్యంతో చదివి పరీక్షలు రాయాలని మీనవోలు శ్రీ భాస్కర పాఠశాల కరస్పాండెంట్ బి సూర్య నారాయణ,డైరెక్టర్ వెంకటేశ్వరరావు సూచించారు.గురువారం పాఠశాలలో 10 విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఒకటి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులు ఇంటికి పునాదులు వంటి వారని అలాంటి పునాదులు దృఢంగా ఉన్నప్పుడు ఇల్లుకూడా దృఢంగా ఉంటుందని అన్నారు.పది చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత శాతం పొంది తాము చదువు కున్న పాఠశాలలకు,చదువులు చెప్పిన గురువులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు.కృషి,పట్టుదల,క్రమ శిక్షణ ఉంటే సాధించలేనిది ఏమీ లేదని వారు తెలిపారు.ఇప్పుడు పదిలో ఉన్నత మైన స్థానంలో పాస్ అయినవారు భవిష్యత్తులో ఎన్నో విజయాలను అవలీలగా సాధిస్తారని అన్నారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడిని జయించి సమర్థవంతంగా పరీక్షలు రాసేలా సంసిద్ధులు కావాలన్నారు. ఎటువంటి ఆందోళన చెందకుండా ఏకాగ్రతతో



సదువుపై దృష్టి సారించాలని అన్నారు.తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేలా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి,ఉపాధ్యాయు లు,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ఇల్లెందు క్రాస్ రోడ్డులో ఠాను నాయక్ విగ్రహం పెట్టాలి

- రమేష్ రాథోడ్ వినతి
- జాటోత్ ఠాను నాయక్ జంక్షన్‌గా నామకరణం చేయాలి
- గుగులోత్ భద్రు నాయక్





**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 20 నవభూమి జిల్లా బ్యూరో:** పాల్వంచ పట్టణ పరిధిలో మైనింగ్ కాలేజీ ఎదురుగా గురువారం జాటోత్ ఠాను నాయక్ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఫోటో కు పూలమాల వేసి నివాళులు అర్పించారు. జాటోతు ఠాను నాయక్ తెలంగాణ గిరిజన ఉద్యమ నాయకుడు, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిష్టు పార్టీకి నాయకత్వం వహించిన యుద్ధ వీరుడని రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్ ముఖ్ గుండాలను నిజాం రజాకార్లను ఎదురించిన ధైర్యశాలి. ధర్మాపూర్ తండా పోరు గడ్డను దాస్య శృంఖలాలు నుండి విముక్తి చేసి అమరుడైన బంజారా కొదమ సింహం అని, అందుకు గిరిజన జనాభా ఎక్కువ ఉన్న ఈ ప్రాంతంలో (ఇల్లందు క్రాస్ రోడ్డులో ) ఠాను నాయక్ జంక్షన్ గా మార్చాలని, స్థానిక ఏమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మాసోత్ ఉపేందర్, అనిల్ ఇస్లావత్, రామకృష్ణ మాలోత్, చందు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు. 20వ శతాబ్దం భారత దేశచరిత్రలో వీరత్వంలో త్యాగంలోతెలంగాణ రైతాంగ పోరాటానికి మరేదీ సాటి రాదు. ఈ ఉద్యమం హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రాంతంలో 1941 నుండి 1951 వరకు దాదాపు పది సంవత్సరాలు వరంగల్ జిల్లాలో జనగామ తాలూకా కేంద్రంగా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. జనగామ జమిందార్ విసునూరు రామచంద్రరెడ్డి కొడుకు బాబుదోర ఒక రోజు గుండాలతో తాండకు వచ్చి తాండ గుడిసెలను నిప్పు పెట్టి అగ్నికి ఆహుతి చేసినారు. ఠానునాయక్ అన్న సోమ్లా నాయక్ అతనితో సహా మొత్తం ఐదుగురిని గుండాల సహయంతో మండుతున్న అగ్నిలో సజీవదహనం చేసి వెళ్ళిపోయారు. కొన్ని రోజుల తర్వాత మళ్ళీ బాబుదొర తాండా ప్రజలను హింసించడం మొదలుపెట్టాడు. గుండాలతో రజాకార్లతో మధ్యాహ్నం సమయంలో తండాలో ఠానునాయక్ వదినమ్మ జాటోత్ ఫూలిబాయి అందరికి రహస్య సమాచారం ఇచ్చి తండా వాసులను పిలపించి అందరినీ ఏకం చేసి ఆడవాళ్ళు కారం పొడితో మగవాళ్ళు వడిసెరాళ్లతో దొరల గుండాలపై తిరుగుబాటు ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మసోత్ ఉపేందర్ నాయక్ మాట్లాడుతూ జాటోత్ ఠానూ నాయక్ గిరిజన తెగకు చెందిన నిరక్షరాస్యుడు. చాలా తెలివి తేటలు గలవాడు. అతని తెలివి తేటలను గమనించి కమ్యూనిస్టు నాయకులు ఠాను నాయక్ కుటుంబానికి అండగా నిలిచారు. దొరలు, రజాకార్ల పెత్తనాన్ని, ధైర్యంగా ఎదిరించి పోరాడేవాడు అనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అనిల్ ఇస్లావత్, రామకృష్ణ మాలోత్, చందు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తి ఆదర్శం

**కారేపల్లి, నవభూమి,మార్చి20 :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తి ప్రతి మహిళకు ఆదర్శమని ఐద్వా మండల నాయకురాలు కేసగాని నీలిమ అన్నారు. గురువారం కారేపల్లి మండలం గాంధీనగర్ లో ఐద్వా ఆధ్వర్యంలో వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం 3 వర్ధంతి సభ ఈసం లక్ష్మి అధ్యక్షతన జరిగింది. మల్లీ స్వరాజ్యం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేసగాని నీలిమ మాట్లాడుతూ తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం వీరోచితంగా పోరాడి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. నేటికీ సమాజంలో మహిళలు వివక్షకు గురవుతున్నారని, మహిళా చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక



రక్షణ చట్టం చేయాలని మహిళలకు అన్ని రంగాలలో ఆర్థిక చేయుత ఇవ్వాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మల్లు స్వరాజ్యం పోరాటాలను ఆదర్శంగా తీసుకోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుకు ఉద్యమించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కె.జ్యోతి, ఎస్.నాగమణి, కె.పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు సమకూర్చుటకు ప్రైవేటు ట్రావెల్స్ నుండి సీల్డ్ టెండర్‌లు ఆహ్వానం

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి



**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి 20:** జిల్లాలో గల వివిధ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల నుండి ల్యాబ్ శాంపిల్ లను కలెక్ట్ చేస్తూ వాటిని తెలంగాణ డైగ్నోస్టిక్ హబ్, ప్రభుత్వ ఆసుపత్రి ఖమ్మంనకు చేర్చుటకు (5) వాహనాలు సమకూర్చేందుకు ప్రైవేట్ ట్రావెల్స్ నుండి సీల్డ్ టెండర్ దరఖాస్తులను కోరుచున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనం నెలకు 2 వేల 500 కిలోమీటర్లు తిరగాలని, ఒక్కొక్క వాహనంనకు నెలకు 33 వేల రూపాయలు అద్దె చెల్లించ బడుతుందని, వాహనాల రిజిస్ట్రేషన్ (5) సంవత్సరాల లోపు ఉండాలని, ఎల్లో ప్లేట్ వెహికల్స్ మాత్రమే అనుమతించ బడతాయని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెన్సీ వారు ఈ అవకాశం ఉపయోగించుకొని తమ సీల్డ్ టెండర్ దరఖాస్తులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు మార్చి 29 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

# పరీక్షా సామాగ్రిని అందజేసిన, పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్




**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి 20:** ఖమ్మం నగర పరిధిలోని బల్లేపల్లి ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రిని అందజేసింది. గురువారం నాడు బల్లేపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు భాగం రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరీక్షా సామాగ్రి అందజేసారు. ఖమ్మం జిల్లా విద్యారంగంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు అందిస్తున్న అందిస్తున్న ఆర్థిక చేయూత మరువలేనిదని, ప్రతి ఒక్కరు ఆచరించాలని ప్రధానోపాధ్యాయులు రమేష్ కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీరాజ్యం, రమేష్ బాబు, వై. లక్ష్మి, ఎన్. నిర్మల, బాబూసాహెబ్, వి. ప్రసాద్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మున్నూరు కాపు యూత్ సంఘం అధ్యక్షులుగా రేండ్ల కృష్ణమూర్తి

**రామగిరి మార్చి 20 నవభూమి:** రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గురువారం జరిగిన మున్నూరు కాపు సంఘం నూతన బాడినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో గౌరవాధ్యక్షునిగా ఆకుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా జాపత్రి శేఖర్, ఉపాధ్యక్షులుగా రేండ్ల రమేష్, కోశాధికారిగా రేండ్ల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు రేండ్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ మన సంఘ సభ్యులంతా ఒకే కుటుంబం లాగా ఉండి కలిసికట్టుగా పని చేస్తూ, మన సంఘం అభివృద్ధి కొరకై పాటు పడదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్‌ను నెరవేర్చాలి

- ఇండ్ల స్థలాల కోసం కదం తొక్కిన విలేకరులు
- మద్దతు తెలుపుతున్న వివిధ పార్టీలు, సంఘాల నాయకులు

**కొత్తగూడెం మర్చి 20 నవభూమి ప్రతినిధి–** కొత్తగూడెం పట్టణంలోని గంగా బీషన్ బస్తి రైతు వేదిక సమీపంలో జర్నలిస్టులకు గతంలో కేటాయించిన స్థలాన్ని జర్నలిస్టులకు అప్పగించాలని, వారి న్యాయమైన కోరికను నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని జర్నలిస్ట్ లు ఇళ్ల స్థలాల పోరాట ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టారు. మండు టెండను సైతం లెక్కచేయకుండా జర్నలిస్టు మిత్రులు తమ పోరాటాన్ని కొనసాగిస్తుండటం అభినందనీయమని వారు అన్నారు. గజం స్థలం రూ.8 లకే ప్రభుత్వం పంపిణి చేయాలని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జి కనుకుంట్ల కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. చాలీ చాలని వేతనంతో, నిత్యం ఎంతో ఒత్తిడిలో వుంటూ కూడా సమాజంలో జరిగే కార్యక్రమాలని, పేద ప్రజల పక్షాన గొంతుక ఉంటున్న విలేకరులకు ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చాలన్నారు. జర్నలిస్ట్ ల దీక్ష కార్యక్రమానికి మద్దతు తెలిపిన జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రా కామేష్, బాబా, మురళి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి పి. సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు వై. గోపాల్ రావు, ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి బానోత్ ధర్మా, టి యు సి ఐ జిల్లా నాయకులు ఎం. రాజశేఖర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇండ్ల స్థలం ఇవ్వడం తో పాటు ఇందిరమ్మ పథకంను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ 5వ వార్డ్ మాజీ కౌన్సిలర్ తలుగు అనిల్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్య ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ ఇండ్ల స్థలాల కోసం నిరసన కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ లు జునుమాల రమేష్, లోగాని శ్రీనివాస్, కాల్లోజీ శ్రీను, అప్పిడి లక్ష్మణ్, వాసాల చంద్ర శేఖర్, కుమార్, అంతడుపుల రాజ శేకర్, జోగాం తారక్, వత్తికొండ రవి, ప్రవీణ్, కృష్ణారావు, రుద్ర రాజ శేఖర్, పోలిశెట్టి రాజశేఖర్, వీరు నాయక్, అఫ్జల్ పఠాన్, ఏలూరి శ్రీనివాస్, ఈశ్వర్, పురం శ్రీనివాస్, పిట్టల రమేష్, ఆనంద్, చింతల చిరంజీవి, బీర రవి, ఖాజా, సత్య ప్రకాష్ నాగరాజు, పాల్గొన్నారు









# రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకోవాలి

- రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం మార్చి 20 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 –26 అంచనా బడ్జెట్ మూడు లక్షల నాలుగు వేల కోట్లు పూర్తిస్థాయిలో ఖర్చు పెట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకోక తప్పదని, 2014 సంవత్సరం మిగులు బడ్జెట్ తో ఉన్న మన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో కూర్చుపోయే పరిస్థితి గత పాలకులు తెచ్చారని, జీడిపితో పోల్చుకుంటే 25 శాతం అప్పులు ఉండాల్సి ఉన్న, గత ప్రభుత్వం హయంలో 37 శాతం ఎఫ్ ఆర్ బి ఎం పరిధిని దాటి ప్రాజెక్టుల మరియు అభివృద్ధి పేరుతో ఎనిమిది లక్షల కోట్లు అప్పులో రాష్ట్రము కూరుకుపోయే పరిస్థితి తీసుకొచ్చారని. మన రాష్ట్రాన్ని పంజాబ్ రాష్ట్రం తో పోల్చుకునే పరిస్థితికి తీసుకువచ్చారని అయితే ఇప్పుడు గత ప్రభుత్వం చేసిన అప్పులు వడ్డీతో సహా చెల్లించాలంటే ఏటా, సంవత్సరానికి మిత్తితో కలిపి 15 సంవత్సరాల పాటు సుమారు 84 వేల కోట్లు సంవత్సరానికి చెల్లించాల్సిన అవసరం ఉందని ఇటువంటి పరిస్థితిలో విద్యా వైద్యరంగం తో పాటు ఇతర అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే హైదరాబాద్ ఒకటే అభివృద్ధి అనేది కాకుండా మన తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పాల్సిన అవసరం ఉందని తద్వారా ఆదాయం పెరుగుతుందని ఉపాధి కల్పన లభిస్తుందని నిరుద్యోగ సమస్య తో బయటపడవచ్చునని నయీమ్ ఖురేషి పేర్కొన్నారు.



లోతైన విశ్లేషణ చేస్తే తెలుస్తుందని హైడ్రా పేరుతో రియల్ ఎస్టేట్ దెబ్బతిన్నదని రిజిస్ట్రేషన్ టాక్స్ ఆదాయం తగ్గిందని అప్పులు మాత్రం పెరిగాయని అభివృద్ధి అంటే హైదరాబాద్ ఒకటే కాదని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పరిశ్రమలు వచ్చేలా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కొత్త పరిశ్రమలకు సహకారం అందించాలని తద్వారా కొత్త పరిశ్రమలు వస్తే టాక్స్ రూపంలో ఆదాయం పెరుగుతుందని ఉపాధి కల్పన మెరుగుపడుతుందని నిరుద్యోగ భృతి ఇవ్వాల్సిన అవసరం ఉందదని ఆరు గ్యారెంటీలో చెప్పిన విధంగా మహిళలకు మహాలక్ష్మి పథకం 2500 నెలకి ఇవ్వవచ్చునని గత ప్రభుత్వం లో ఇఫ్తార్ పేరిట ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని ఇఫ్తార్ దావత్ పేరిట ప్రజాదనం వృధా చేయొద్దని ఇఫ్తార్ దావత్ లను రద్దు చేయాలని ఇఫ్తార్ దావత్ పేరిట ఖర్చుపెట్టే కోట్లాది రూపాయలు ప్రజా సంక్షేమానికి ఉపయోగించాలని ముఖ్యంగా ముస్లిం మైనార్టీసులకి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా లోన్స్ కేటాయించినట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఖురేషి అన్నారు

# కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్‌పై విచారణ జరపాలి

**కొత్తగూడెం మార్చి 20 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ వ్యవహారశైలి ఏ మాత్రం బాగాలేదని, అహంభావిగా ప్రవర్తిస్తూ ఆర్టీఐ దరఖాస్తు దారులకు ఏ మాత్రం గౌరవం ఇవ్వడం లేదనీ, సబ్ రిజిస్ట్రార్ ప్రవర్తనపై తగిన చర్యలు తీసుకోవాలని గురువారం కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి మధు కు తెలంగాణ వినియోగ దారుల, సమాచార హక్కుల చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమాచార హక్కు చట్టం కో ఆర్డినేషన్ కమిటీ మెంబర్ జూలూరి రఘుమా చారి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొంతమంది డాక్యుమెంట్ రైటర్ లను మీడియేటర్లుగా పెట్టుకుని అక్రమ సంపాదనకు అవినీతికి పాల్పడుతున్నరనే ఆరోపణలు వున్నాయని, విచారణ జరిపించాలని కోరారు.



# ఆరోగ్య పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచాలి




గార్ల, నవభూమి, మార్చి 20: ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ప్రతి పౌరుడు ఆరోగ్య పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచాలని మహబూబాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి మురళీధర్ సూచించారు. గార్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రస్తుతం వీస్తున్న ఎండలు, వడగాల్పులతో అస్వస్థత లోను అయ్యే ప్రమాదముందని, ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏదైన ఆరోగ్య సమస్యలుంటే ఇలాంటి వైద్య శిబిరాల్లో పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఈ శిబిరం లో 184 మందికి పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజ్ కుమార్ జాదవ్, శివ కుమార్, అవినాష్, శ్రీ లక్ష్మీ, శివ, అరుణ్, సి హెచ్ సక్కుబాయి, హెల్త్ సూపర్ వైజర్లు జయరాం, ఇస్మాయిల్, సిబ్బంది వెంకటేశ్వరరావు, నందిని, అనిత, సుమతి, రజిత, నవ్య, ఏ ఎన్ ఎం లు పార్వతి, లలిత, పద్మ, జయ, సుకన్య, స్వప్న, గార్ల పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేష్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు

### మండల అధ్యక్షుడు వనమా గాంధీ



అన్నపురెడ్డిపల్లి మార్చి 20 నవభూమి: విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో సమానవకాశాల కోసం బీసీ కమిషన్ ఏర్పాటు రాష్ట్ర వ్యాప్తంగా దిగ్విజయంగా కులగణన, ఎస్సీ వర్గీకరణ విద్యార్థుల ప్రయోజనాల కోసం విద్యా కమిషన్ ఏర్పాటు, ఏడాదిలో 55 వేలకు పైగా ప్రభుత్వ కొలువుల భర్తీ మన ప్రాంత అస్తిత్వానికి ప్రతీకైన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, తెలంగాణ అధికారిక గేయంగా జయ జయహే తెలంగాణ, తెలంగాణ కవులు, కళాకారులకు కోటి రూపాయల నగదు పురస్కారం, ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరిట అవార్డులు ప్రకటన, దావోస్ పర్యటన ద్వారా రూ.2.20 లక్షల కోట్లు పెట్టుబడుల ఆకర్షణ,నియోజకవర్గాల్లో అభివృద్ధి కోసం రూ.15-20 కోట్ల నిధులు విడుదల. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ పేర్కొన్నారు

# అటవీ శాఖ కార్యాలయానికి ఇసుక లారీ తరలింపు

కొత్తగూడెం మార్చి 20 నవభూమి ప్రతినిధి: ఇసుక రవాణ చేస్తున్న లారీని కారుకొండ అటవి శాఖ వద్ద నిలిపివేసి లారీ చెక్ పోస్ట్ ఉద్యోగి రేంజ్



కార్యాలయానికి తరలించారు. ఎటువంటి అనుమతి పత్రం లేకుండా లారీ లో ఇసుక తరలిస్తున్నారు. మెడికల్ కాలేజీవద్ద నుండి 3 ఇంజైన్ ఇసుక తరలిస్తున్నట్లు డ్రైవర్ చెప్పాడు.



# కేంద్ర ప్రభుత్వం సింగరేణి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావాల్సిన రూ.35 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఫహీమ్ దాదా



కొత్తగూడెం మార్చి 20 నవభూమి ప్రతినిధి: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు కార్మికుల సమస్యలపై రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరానికి పెల్లి అఖిల భారత విద్యార్థి సమైక్య పూర్తి మద్దతు సంఘీభావం తెలపడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ పివి ఓసి మరియు జివిఆర్ ఓసి 3 ప్రైవేటీకన్నా చేయాలనుకునే ఆలోచన కేంద్ర ప్రభుత్వం ఉంది సరైనది కాదని కార్మికుల కోసం కాకుండా కార్పోరేట్ బడా బాబుల కోసం కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని కార్మికుల హక్కులను కాలరాయాలని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతిని కార్మిక లోకం ఒకటై ఉద్యమించాలని, అదేవిధంగా సీఎంఓ మరియు సివిస్ఓ పోస్టులను అవుట్సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయాలనుకోవడని విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రజల పాలన అంటూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి కార్మికులు కూడా ముఖ్యపాత్ర వహించారని వారికి రావాల్సిన 30 5 వేల కోట్లు సింగరేణికి తక్షణమే విడుదల చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ చేసే ప్రతి పోరాటంలోనూ కూడా అఖిల భారత విద్యార్థి సమైక్య పాలుపంచుకొని సమస్య పరిష్కారం దిశగా ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు, శిబిరాన్ని సందర్శించిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఖయ్యూం, రసూల్ రణధీర్, వినయ్, అజిత్, సృజన్, తదితరులు పాల్గొన్నారు

# సురేష్ నాయక్ చొరవతో విద్యార్థులకు తప్పిన ప్రమాదం





ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 20: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం, తీగెలను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య సురేష్ నాయక్ చొరవతో గురువారం తొలగించారు. పాఠశాల ఆట స్థలంలో గత మూడేళ్ళుగా కరెంటు స్తంభం, తీగెలు ప్రమాదకరంగా ఉండడంతో తరచూ కరెంటు ఎర్త్ అవుతున్నట్టు గుర్తించారు. ఏదులాపురం జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య సురేష్ నాయక్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ విషయంపై భూక్యా సురేష్ నాయక్ వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఏ ఈ ని సంప్రదించారు. సమస్య పరిష్కారానికి 200 మీటర్ల సర్వీస్ వైరు అవసరం ఉంటుందని తెలిపారు. చిన్నారులను దృష్టిలో పెట్టుకొని వారిని ప్రాణాపాయం నుండి కాపాడేందుకు సురేష్ నాయక్ తన వంతు సహాయంగా సర్వీస్ వైర్ ఖర్చుల నిమిత్తం 7 వేల రూపాయలు అందజేసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఏదులాపురం ప్రజలు భూక్యా సురేష్ నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్: వేల్పుల



జూలూరుపాడు,మార్చి 20 (నవభూమి ప్రతినిధి)– అసెంబ్లీ లో బీసీ రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువత కు జీవనోపాధి కోసం ఆర్థిక సహాయం అందించే విశిష్ట కార్యక్రమం రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించిన సందర్భంగా గురువారం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు మాట్లాడుతూ దళిత గిరిజన బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లోనే సాధ్యమైందని ప్రశంసించారు.రాష్ట్ర ఆర్థిక స్థితి సహకరించకున్నా ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,మంత్రి వర్గ సభ్యులను అభినందించారు.

దేశంలోనే శతాబ్ద కాలం గా చేయని కులగణన చేపట్టి సమాజంలో అత్యధిక జనాభా కలిగిన బి సి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ముప్పై ఏళ్ళ గా దళితుల మధ్య రిజర్వేషన్లలో సమ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కొనసాగిన ఎస్సీ వర్గీకరణ సమస్య పీటముడి విప్పన కీర్తి రేవంత్ రెడ్డి కి చెందిందని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చారని యువతకు స్వయం ఉపాధి రుణాలు ఇవ్వటానికి రాజీవ్ యువ వికాసం పథకం పెట్టారని చెప్పారు.దీంతో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా సంతోషముతో పండుగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలపరచి అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,నున్న కృష్ణయ్య, లచ్చునాయక్,ఓబిసి మండల అధ్యక్షులు ఆర్కే నాయుడు,పోతురాజు నాగరాజు,మోదుగు రామకృష్ణ,బాబు,మోహన్,భూక్యా అమ్మ, మెంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జమలాపురం వెంకటేశ్వరుని హుండీ ఆదాయం లెక్కింపు





**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి20 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీలను ఖమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఈవో కే వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో గురువారం లెక్కించారు. 91 రోజులకు గాను 32 లక్షల 86 వేల 315 రూపాయల ఆదాయం వచ్చినట్లు ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి ఈవో కొత్తూరు జగన్మోహన్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ఆలయ సూపరింటెంట్ కే విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య,జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,అర్చకులు,సిబ్బంది,భక్తులు మధిర శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ టౌన్ మార్చి 20 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో గురువారం పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజినీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పముల తో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి మంత్రపుష్పం నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

**ఈనెల 28న ఆలయంలో రుద్ర హోమం**

మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 28న శుక్రవారం రుద్ర హోమం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు స్వామి వారి కళ్యాణం ఆలయ ఆవరణంలో యాగశాల లో అత్యంత వైభవంగా, శాస్త్రీయతంగానిర్వహించనున్నారు. కలియుగ యుగములో సంప్రాప్తించే కష్టనష్టాల నుండి విముక్తి కలిగించే రుద్ర హోమం మని పురాణాల ద్వారా తెలుస్తుందని అన్నారు. ఈ రుద్రమవంలో పాల్గొనే భక్తులు ముందుగా గాని అదే రోజు గానీ రూ1,516 లను చెల్లించి గోత్ర నామములు నమోదు చేసుకుని హోమములో పాల్గొనాలని అన్నారు. హోమములో పాల్గొన్న దంపతులు శేష వస్త్ర ప్రసాదం అందజేయనున్నారు. పూర్తి వివరాలకుఫోన్ నెంబర్. 6303408458 వారిని సంప్రదించాలని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.



# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

- బడ్జెట్‌లో జిల్లాకు యూనివర్సిటీ ప్రతిపాదన చేయకపోవడంపై నిరసన
- పిడిఎస్‌యు ఆధ్వర్యంలో సిఎం, జిల్లా మంత్రుల దిష్టిబొమ్మల దగ్ధం
- పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా నాయకులు యశ్వంత్






**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 20:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని, తక్షణమే బడ్జెట్ కేటయింపులు కి సవరణలు చేసి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యూ) ఖమ్మం రూరల్ కమిటీ అధ్వర్యంలో స్థానిక రాజీవ్ గృహకాల్ప నందు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా నాయకులు యశ్వంత్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ లోనే విద్యారంగానికి కేవలం (23,108కోట్లు) 7.57శాతం మాత్రమే నిధులు కేటాయించి విద్యాబిమానులను, విద్యార్థులను నిరాశపరిచిందని అన్నారు. తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా కనీసం 15 శాతం నిధులు కూడా ఇవ్వకపోవడం అన్యామని అన్నారు. గత బడ్జెట్ లో విద్యారంగానికి: 21,292 కోట్లు (7.3%) కేటాయించగా, ఈ బడ్జెట్లో కేవలం 1,816 కోట్లు మాత్రమే అధికమన్నారు. విద్యారంగానికి అంతంత మాత్రంగానే నిధులు కేటాయించి విద్యాభిమానులు, విద్యార్తులను రేవంత్ సర్కార్ నిరాశ పరిచిందన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల అభివృద్ధికి కనీసం ఐదు వేల కోట్లు అవసరం కాగా, కేవలం 7.57 శాతం కేటాయించి విద్యా రంగం పట్ల తమ విద్యా వ్యతిరేక వైఖరిని వెల్లడించిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం కృషి చేస్తామని చెప్పిన టిఆర్ఎస్ ఆచరణలో కార్పొరేట్ కు కొమ్ము కాసిందని, అదే బాటలో కాంగ్రెస్ నడవాలనుకుంటుందా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ కేటాయింపులలో విద్యారంగానికి చేసిన ప్రతిపాదనలు సవరించి 30శాతం నిధులు కేటాయించాలని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ విశ్వవిద్యాలయ ఏర్పాటు పై అసెంబ్లీ వేదికగా ప్రకటన చేయకపోవడం దూర్మార్గం అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ వసతి గృహ, గురుకులాల విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం వసతి ఏర్పాటు వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. గత ప్రభుత్వం లాగా విద్యా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా తాజా ప్రభుత్వం విద్యా అనుకూల ప్రభుత్వంగా ఉండాలని ఆశాభావం వ్యక్తంచేశారు చేశారు.

తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి, ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని సూచించారు. అలాగే ఖమ్మం జిల్లా కేంద్రం గా ప్రభుత్వ జెనరల్ యూనివర్సిటీ అంశంపై ముగ్గురు మంత్రులు స్పందిచాలని

లేకుంటే గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఆగ్రహానికి గురి కావల్సి ఉంటుందనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా నాయకులు ప్రసాద్, వెంకటేష్, సిద్దు, జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేత



**జూలూరుపాడు,మార్చి 20 (నవభూమి ప్రతినిధి)** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ యస్ ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ప్రతిభా పరీక్షలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన విశ్రాంత పోలీస్ అధికారి చనుమోలు సుబ్బారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు కలిగి ఉండాలని వాటి సాకారానికి అవిశ్రాంత కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం తో మెలగాలని తల్లి దండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు. ప్రథమ,ద్వితీయ బహుమతి గాయత్రి ,నిశాంత్ తృతీయ బహుమతి శృతి గెలుపొందారు. ప్రతిభా పరీక్షను నిర్వాహకులను అభినందించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థి నాయకుడు గుగులోత్ వంశీ,సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు,ఆరె బోయిన హుస్సేన్,కృష్ణ ప్రసాద్,చాంద్ పాషా, పసుపులేటి పవన్,వేణు చింటు,గుడిమెట్ల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయన పార్టీకి ద్రోహం చేశారు.. మావోల సంచలన లేఖ

**ఛత్తీస్‌గడ్-నవభూమి:** సంచలన ఆరోపణలతో మావోయిస్ట్ పార్టీ లేఖ విడుదల చేసింది. సౌత్ బస్తర్ డీ.వీ.సీ.ఎం సభ్యుడు మొడీయం దినేష్ అతని భార్య కళ పార్టీ డబ్బుతో పారిపోయి పోలీసులకు లొంగిపోయారు. ఇరవై ఏళ్ల ఉద్యమ జీవితంలో ఉన్న దినేష్ పార్టీకి ద్రోహం చేశారని మావోయిస్ట్‌లు లేఖలో ప్రస్తావించారు. తీవ్రమైన అణచివేతకు గురైన వారు శత్రువుకు లొంగిపోతారని మావోయిస్ట్‌లు తెలిపారు. త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని 'ఆపరేషన్ కగార్' యుద్ధాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. సౌత్ సబ్ జోనల్ బ్యూరో పేరుతో మావోయిస్ట్‌లు లేఖ విడుదల చేశారు.

కాగా.. దండకారణ్యం, ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని గత కొంత కాలంగా మావోయిస్ట్‌లు కోరుతున్న విషయం తెలిసిందే.



దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను, ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత మారుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని మావోయిస్ట్‌లు డిమాండ్ చేశారు. అడవుల్లో జీవిస్తున్న ఆదివాసీలను వెళ్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, అడవుల్లో ఆదివాసీలకు మావోయిస్టులు అండ అని అన్నారు. ఆదివాసీలను లేకుండా చేసి అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, దీనిని ప్రజలు, మేధావులు తిప్పికొట్టాలని మావోయిస్ట్‌లు పిలుపునిచ్చారు.

## తాళ్ల పుల్లారావుకు నివాళులు అర్పించిన తల్లాడ మాజీ ఎంపీపీ



**తల్లాడ, నవభూమి, మార్చి 20:** తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన తాళ్ల ఎసు కుమారుడు తాళ్ల పుల్లారావు ఇటీవల హైదరాబాద్ బైక్ యాక్సిడెంట్ కారణంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు గోపాలపేట లో పుల్లారావు కుటుంబాన్ని సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి. వారికి అ ధైర్యం పడద్దని. ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, అన్నారుగూడెం బి ఆర్ఎస్ పార్టీ యువజన సంఘ నాయకులు పెరసాని నరసింహారావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కంటి పరీక్షలు



**తల్లాడ, నవభూమి, మార్చి 20:** తల్లాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నీ విద్యార్థులకు ఆర్బి ఎస్కె వైద్యుల ద్వారా ప్రాథమికంగా కంటి పరీక్షలు చేసి వారిలో దృష్టిలోపం ఉన్నవారిని సత్తుపల్లి ప్రభుత్వ సుపత్రి కి తీసుకొని వెళ్ళి పరీక్ష చేయడం జరిగింది. వారిలో 22 మందికి మన తల్లాడ మండల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు కళ్ళజోళ్ళు ఖమ్మం వైద్య శాఖ ద్వారా ఇప్పించడం జరిగింది. వాటిని ఈరోజు తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ ఐ రక్త మనోహర్ మరియు ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ శిరీష ఈ కళ్ళజోలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక చేయూత

**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి 20:** రఘునాథపాలెం మండలంలోని కోయచలకకు చెందిన నిరుపేద విద్యార్థిని పెనుగొండ సిరి చందన ఇంజనీరింగ్ నాల్గవ సంవత్సరం చదువుతుంది. వారి ఆర్థిక, కుటుంబ పరిస్థితి పరిశీలించి వారి అభ్యర్థన మేరకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత అందించాలని నిర్ణయించి గురువారం నాడు 20వేల రూపాయల చెక్కును కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పిన్‌రెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, విశ్రాంత ఉపాధ్యాయులు పరిశ పుల్లయ్య చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలు తెలుసుకొని అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా ట్రెజరర్ కనపర్తి వెంకటేశ్వర్లు, విద్యార్థిని తల్లి కవిత పాల్గొన్నారు



## భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

■ **భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి**

**టేకులపల్లి మార్చి 20 నవభూమి ప్రతినిధి:** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, పరాయి పాలనను ఎదిరిస్తూ నవ యవ్వన ప్రాయంలోనే దేశ స్వాతంత్ర%శీ%, సమానత్వం కోసం నవ్వుతు ఉరికంభం ఎక్కి ఉరితాడును ముద్దాడి, ప్రాణాలని తృణప్రాయంగా అర్పించిన విప్లవకారులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 23న టేకులపల్లి సహా మండలంలోని అన్ని గ్రామాల్లో సభలు, కాగడాల ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని

ప్రగతిశీల యువజన సంఘం టేకులపల్లి మండల కార్యదర్శి తోటకూరి సతీష్ తెలిపారు. కొడెం రవి అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో సతీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య కులమతాల పేరుతో మంటలు రాజేస్తూ, దేశాన్ని విచ్ఛిన్నం చేసి అశాంతి నెలకొల్పడానికి కుట్రలు చేస్తుందని, మణిపూర్ లో మతం పేరుతో మంటలు పెట్టి రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చివేసిందని విమర్శించారు. సంవత్సర కాలంలో కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, నేడు ఉన్న ఉద్యోగానికి రక్షణ లేకుండా చేసిందని, ఉద్యోగం రాక నిరుద్యోగులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. నేడు డ్రగ్స్, పబ్స్, గంజాయి, మత్తు పదార్థాలతో యువశక్తి నిర్వీర్యం అవుతున్నారని అన్నారు. పెట్టుబడి దేశాల ఆధిపత్య పోరాటంలో భాగంగా మూడవ ప్రపంచం యుద్ధం వచ్చే సూచనలు ఉన్నాయని, కొత్తగా ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు




ట్రంప్ భారత నిరుద్యోగ యువతని లక్ష్యం చేసుకొని, సంకెళ్లు వేసి దేశానికి తీసుకొచ్చి వదిలేస్తుంటే మోడీ ఎందుకు మౌనంగా ఉన్నాడో యువత ఆలోచన చేయాలని కోరారు. భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ ఇచ్చిన స్ఫూర్తితో పోరాడాలని యువతరాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూక్య లక్ష్మణ్, పూనేం సమ్మయ్య, జార్జి, రామ, గవాస్కర్, బాబులాల్, బాలాజీ, రమేష్, కొటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోదర భావాన్ని, స్నేహతత్వాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు

■ **బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనుదీప్**



**కొత్తగూడెం మార్చి 20 నవభూమి ప్రతినిధి:** మనిషి మంచి వాడిగా మానవతా విలువలు కలిగిన మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం. అలాంటి వారు తమ జీవితాలను సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద తమ జీవిత సౌధాలన్ని నిర్మింప చేసేదే ఉపవాస వ్రతమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనుదీప్ అన్నారు, గురువారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ మజీద్ లో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగా జమున తహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అనేవారని కానీ నేడు కొందరు మతాల మధ్య విద్వేషం



సృష్టించి లాభపడాలని చూస్తున్నారని అది మంచి పద్ధతి కాదని పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందని తమ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అని దీనిలో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు 30 రోజులపాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శు భాకాంక్షలు తెలిపారు, అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడితో అందరు అలవర్చుకుంటే బాగుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గూడెల్లి యాకయ్య, కలకోటి ఐలయ్య, బావు సతీష్, అజార్, ఉమర్ జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు అబ్దుల్ బషీద్, ముస్లిం సోదరులు కరీం, సోను సాబ్, యాకూబ్, సమీర్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు

## కీచక ఉపాధ్యాయుడిని ఉద్యోగం నుండి తొలగించాలి

■ **పిడిఎస్‌యు, పివైఎల్ డిమాండ్**

**టేకులపల్లి మార్చి 20 నవభూమి ప్రతినిధి:** సంపత్ నగర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మద్యం సేవించి విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుడు అమర్ సింగ్ ను ఉద్యోగం నుండి తొలగించాలని పి డి యస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ డిమాండ్ చేశారు. గురువారం పి డి యస్ యూ సంఘాల నాయకులు బాధిత విద్యార్థిని గ్రామంలో గ్రామస్తులతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం మంగళవారం ఉపాధ్యాయుడు అమర్ సింగ్ మద్యం సేవించి విద్యార్థినిని లైంగికంగా వేధింపులకు గురి చేశాడనే కారణంతో విద్యార్థిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి దేహ శుద్ధి చేసిన సంఘటన అందరికీ విధితమే. ఈ విషయంపై పి డి యస్ యూ, పివైఎల్, ప్రగతిశీల విద్యార్థి యువజన సంఘాల నేతృత్వంలో జరిగిన వాస్తవ విషయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తుల నుండి వెలుగులోకి వచ్చిన విషయాలు అనేకం ఉన్నాయి. విద్యార్థినిని గత కొన్ని రోజుల నుండే వేధింపులకు గురి చేస్తున్నాడనే విషయం



విద్యార్థిని కుటుంబ సభ్యులతో చెప్పుకోలేక పోయిందని, కీచక ఉపాధ్యాయుడి ప్రవర్తన స్వయంగా కుటుంబ సభ్యులే చూడడంతో దేహశు ద్ధి చేసి పోలీస్ స్టేషన్ కు అప్పచెప్పారని వారు తెలిపారు. వార్డెన్ గా తండ్రి పాత్ర పోషించాల్సిన ఆ ఉపాధ్యాయుడు విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వల్ల గిరిజన ఆశ్రమాలలో జరుగుతున్న ఇలాంటి సంఘటనలు చూసి, విద్యార్థుల తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారని, గిరిజన ఆశ్రమాలపై తల్లిదండ్రులకు నమ్మకాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గిరిజన శాఖ అధికారులు ఆశ్రమాలలో జరుగుతున్న ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్, పివైఎల్ డివిజన్ నాయకులు ఊకె శ్రావణ్, గ్రామస్తులు రాచకొండ గోపి, జోగ సమ్మయ్య దొర, యాస నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.